క్లుప్తంగా

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన రేపు



ఎమ్మెల్యే శంకుస్థాపన చేయనున్న రోడ్డు ఇదే

పాయకరావుపేట : మండలంలోని సత్యవరం గ్రామం నుంచి మాసాహేబుపేట గ్రామానికి పోవు రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఈ నెల 28 వ తేదీన శంకుస్థాపన చేయనున్నట్టు పంచాయతీరాజ్ డీఈ (ప్రాజెక్ట్) ఎస్.రాజ్‌కుమార్ తెలిపారు. రోడ్డు నిర్మాణానికి ఎ.ఐ.ఐ.బి నిధులు కోటి ఒక లక్ష రూపాయలు మంజూరయ్యాయన్నారు. రెండు గ్రామాల మధ్య గల 1500 మీటర్లు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. 28 తేదీ ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని పీఆర్ డీఈ కుమార్‌రాజ్ తెలిపారు.

గురుకుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తు గడువు రేపు

అచ్యుతాపురం(అనకాపల్లి): ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించే విద్యా సంస్థల్లో 5,6,7,8, ఇంటర్ ఫస్టియర్, డిగ్రీ ఫస్టియర్ 2023–24 సంవత్సరాల్లో ప్రవేశానికి గానూ దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 28వ వరకూ గడువు పొడిగించారని అచ్యుతాపురం ఏపీఆర్ఎస్ స్కూల్ ప్రిన్సిపాల్ పి.మధు తెలిపారు. ఆయా తరగతుల్లో ప్రవేశానికి నిర్వహించే ఏపీఆర్ఎస్ క్యాట్, ఏపీఆర్‌జేసీ, డీసీ సెట్‌లు రాసేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రామారాయుడిపేటలో మా నమ్మకం నువ్వే జగన్



రామారాయుడిపేటలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

మునగపాక(అనకాపల్లి): మునగపాక మండలం సిరసపల్లి శివారు రామారాయుడిపేటలో బుధవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, జగనన్న స్టిక్కర్లు వారి అనుమతి మేరకు ఇళ్లకు అంటించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్నేహితుల ఉదారత



పద్మినికి చెక్కు అందజేస్తున్న రాము స్నేహితులు

రాంబిల్లి : దిమిలి గ్రామంలో ఇటీవల మృతి చెందిన నల్లమారి రాము కుటుంబానికి రాము స్నేహితులు, రాము భార్య ధనలక్ష్మి స్నేహితులు ఉదారత చాటుకున్నారు. బుధవారం రాము పెద్ద కర్మ కార్యక్రమం సందర్భంగా రాము కుమార్తె పద్మిని పేరుపై రూ.80 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండ్‌ను ఆమెకు అందజేశారు.

మృతుని కుటుంబానికి రూ.10వేలు అందజేత



బీమా నగదు అందజేస్తున్న దృశ్యం

మునగపాక(అనకాపల్లి): వైఎస్సార్ బీమా పథకం కింద తిమ్మరాజుపేటలో మృతి చెందిన వానపల్లి వీర నాగ అప్పారావు కుటుంబానికి దహన సంస్కారాల నిమిత్తం 10 వేల రూపాయలు సర్పంచ్ భీమిశెట్టి మంగలక్ష్మి బుధవారం అందజేశారు. కృష్ణారావు, ఉప సర్పంచ్ కాంగ్రేగుల జగన్, గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ఆడారి వెంకట గణేశ్, సచివాలయం కన్వీనర్ శరగడం నూకరత్నం, వలంటీర్ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నిరసన

అనకాపల్లి రూరల్ : పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఆకస్మిక తనిఖీలతో ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బుధవారం ఏఎంఏఎల్ స్కూల్ వద్ద నిరసన తెలిపారు. 10వ తరగతి మూల్యాంకనం జరుగుతున్న కేంద్రం వద్ద భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులంతా నిరసన తెలుపుతూ ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

సంక్షేమ రథసారథి సీఎం జగన్



12వ వార్డులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు



సంక్షేమ పథకాల బ్రోచర్లను లబ్ధిదారులకు అందిస్తున్న నాయకులు

యలమంచిలి : సంక్షేమ పథకాల రథసారథి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబురాజు) అన్నారు. బుధవారం యలమంచిలి మున్సిపాలిటీ 12వ వార్డు గాంధీనగరంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కన్నబాబురాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ గడప గడపకు వెళ్లి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గూర్చి వివరించారు. గత మూడేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాల్లో ప్రతి ఒక్కరికీ అందాయా? అని పేరు పేరునా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 12 వ వార్డు ప్రజలు కాలనీలో సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.

వార్డులో ఎవరైనా లబ్ధిదారులు పథకాలకు అర్హులుగా ఉంటే ఎంపిక చేయాలని సచివాలయ సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. వార్డు సచివాలయంలో వలంటీర్లతో సమావేశం నిర్వహించి ప్రజల సమస్యలు సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సచివాలయాల ద్వారా ప్రజలకు నిరంతరం సేవలందించాలని లబ్ధిదారుల నుంచి ఎటువంటి అసంతృప్తి వ్యక్తం కారాదని అన్నారు. వార్డుల్లో సమస్యలు ఎమైనా ఉన్నాయా అని స్థానిక ప్రజా ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరావు, అర్రెపు గుప్త, పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బొద్దపు యర్రయ్యదొర, మున్సిపల్ కౌన్సిలర్లు, నాలుగు మండలాలు ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరి సంక్షేమమే ధ్యేయంగా పాలన

పాయకరావుపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రజలు, బడుగు, బలహీన వర్గాలు సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని వైఎస్సార్ పార్టీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, జెడ్పీటీసీ లంక సూర్యానారాయణ, ఏఎంసీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీను అన్నారు. మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమంలో భాగంగా పట్టణంలో గల కంటోన్మెంట్ ఏరియాలో ప్రచారం నిర్వహించారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు, అర్హులకు పథకాలు అందే విధానం, లబ్ధిదారులను ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు.

అనంతరం లబ్ధిదారుల ఆమోదం మేరకు జగన్ మోహన్ రెడ్డి స్టిక్కర్లను డోర్‌లకు అతికించి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో కూడిన బ్రోచర్లను ప్రజలకు అందించారు. రానున్న ఎన్నికల్లో కూడా జగన్‌మోహన్‌రెడ్డికే మద్దతు తెలిపి అభివృద్ధి, సంక్షేమం కొనసాగే విధంగా మనందరం కృషి చేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

గంగిరెడ్ల కుటుంబానికి మంత్రి పరామర్శ



గంగిరెడ్ల వెంకటరమణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి అమర్‌నాథ్

పాయకరావుపేట : వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్, పీఏసీఎస్ డైరెక్టర్ గంగిరెడ్ల వెంకటరమణ అనారోగ్యం కారణంగా ఇటీవల మృతి చెందారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ బుధవారం శ్రీరాంపురం గ్రామంలో గల వెంకటరమణ ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంకటరమణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మంత్రితో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, జిల్లా పబ్లిక్ వింగ్ చైర్మన్ దగ్గుపల్లి సాయిబాబా, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపల్లి శ్రీను, పార్టీ జిల్లా కార్యదర్శి దేవవరపు వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ దేవవరపు రాజేష్ ఖన్నా, పార్టీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి యజ్జల సత్యనారాయణ, నాయకులు కోడ కోటేశ్వరరావు, గెద్దమూరి శ్రీనివాసరావు, జగతా శ్రీనివాస్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్‌లు గంగిరెడ్ల కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు.

లో వోల్టేజీ విద్యుత్ సమస్యకు పరిష్కారం



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

యలమంచిలి : పట్టణంలోని ధర్మవరంలో లోవోల్టేజీ సమస్య ఎమ్మెల్యే కన్నబాబురాజు చొరవతో ఎట్టకేలకు పరిష్కారం అయింది. ఇక్కడ చాలా కాలంగా లోవోల్టేజీ సమస్యతో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వార్డుల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే దృష్టికి స్థానిక ప్రజలు తీసుకెళ్లగా ఆయన వెంటనే విద్యుత్ అధికారులతో మాట్లాడి కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను వేసి లోవోల్టేజీ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. దీంతో విద్యుత్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన రూ.4 లక్షల తో 63 కేవీ కెపాసిటర్ గల ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించారు. బుధవారం ఆ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే ధర్మవరంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యుత్ అధికారులను అభినందించారు. కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, ఎంపీపీ బోదెపు గోవింద్, మున్సిపల్ చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరావు, అర్రెపు గుప్తా, యలమంచిలి పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొద్దపు యర్రయ్యదొర పాల్గొన్నారు.

పేదలకు సంతృప్తిగా పథకాలు



గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించిన వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు

ఎస్.రాయవరం : జగనన్న సంక్షేమ పథకాలతో గ్రామంలో పేద, మధ్య తరగతి ఆనందంగా ఉన్నారని పెదగుమ్ములూరు వైఎస్సార్ సీపీ కన్వీనర్లు చింతలపాటి మణిరాజు, వెలగా శ్రీనువాసరావు అన్నారు. గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమంలో పలు గృహాలను సందర్శించారు. జగనన్న పథకాలు అమలుతీరుతో సంతృప్తి చెందారా అని పలువురిని ప్రశ్నించారు. ఏ నోట విన్నా జగనన్న వల్ల మా కుటుంబాలకు వెలుగునిచ్చిందని, పేదవాడు ఏస్థితిలో ఉన్నాడన్నది గుర్తించిన సీఎంని తాము మరవలేమని, మళ్లీ జగనే సీఎంగా కావాలని చెప్పారు.

రేవుపోలవరంలో వైద్య శిబిరం



వైద్య శిబిరంలో రోగుల రక్త నమూనా సేకరిస్తున్న వైద్య సిబ్బంది

ఎస్.రాయవరం : రేవు పోలవరం గ్రామంలో రోగాలు విజృంభిస్తున్నాయన్న ఫిర్యాదు మేరకు బుధవారం ఆ గ్రామంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. పెనుగొల్లు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా హాస్పటల్ సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ప్రధానంగా కిడ్నీ, కేన్సర్‌కి చెందిన పరీక్షలు నిర్వహించారు. 74 మందికి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌కు తీసుకువెళ్లారు. వైద్య శిబిరంలో 145 మంది రోగులు వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు తీసుకున్నారు. అనకాపల్లి ఎన్‌టీఆర్ హాస్పటల్ వైద్య నిపుణులు డాక్టర్ మానస, పెనుగొల్లు పీహెచ్‌సీ వైద్యాధికారి రాజేశ్వరి రోగులను తనిఖీ చేశారు. స్థానిక నాయకులు చోడిపల్లి గోవిందు, సోషల్ వర్కర్ గనగళ రాంబాబు సహాయ సహకారాలు అందించారు.

వీధికుక్కలను నియంత్రించాలి



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రమాకుమారి

యలమంచిలి : వేసవి దృష్ట్యా పట్టణంలో పలు వార్డుల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి అన్నారు. బుధవారం సాయంత్రం యలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పలు అంశాలు పై కౌన్సిల్ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అర్రెపు గుప్త మాట్లాడుతూ యలమంచిలి మున్సిపాలిటీలో ఎక్కువగా కుక్కల బెడద ఎక్కువగా ఉందని ,ప్రధాన రహదారులు,వీధుల్లో కుక్కల దాడుల్లో చాలా మంది భయభ్రాంతులకు గురవుతున్నారని పట్టణంలో కుక్కలను నియంత్రించాలని అన్నారు. ప్రధాన రహదారి ,రైల్వే స్టేషన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో సులభ్ కాంప్లెక్సలు ఏర్పాటు చేయాలని కోరారు. యలమంచిలి ఆర్టీసి కాంప్లెక్స్ నుంచి గుర్రప్ప కళ్యాణ మండపం వరకు మురుగు నీటి కాలువల్లో చెత్త తీయడానికి రూ.5 లక్షలు వరకు పనులు చేయడానికి మున్సిపల్ అధికారులు హెచ్చించినట్టు అంటున్నారని మురుగు నీటిలో చెత్త ఎప్పుడు తొలగించారు, గుత్తేదారు వివరాలు తెలియపరచాలని, ఈ పనుల్లో అవినీతి ఆరోణలు జరిగినట్లు ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పట్టణంలో సీసీ రోడ్లు కన్నా ముందు డ్రైయినేజి వ్యవస్థ మెరుగు పరచాలని వీటికి నిధులు మంజూరు చేయ్యాలని సభ్యులు కోరారు. కొత్తపాలెం కౌన్సిలర్ సంతోష్ మాట్లాడుతూ పట్టణంలో వార్డుల్లో ఉన్న మంచి నీటి బావులను శుభ్రం చేయించాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. విద్యుత్ అధికారులు తక్షణమే వార్డుల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరావు, అర్రెపు గుప్తా, కౌన్సిలర్‌లు,మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి,మున్సిపల్ డీఈ వీరయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, టౌన్ ప్లానింగ్ అధికారిణి శ్రీలక్ష్మి, మున్సిపల్ ఉద్యోగులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు నూరుశాతం ఆధార్ సేవలు అందాలి



ప్రత్యేక ఆధార్ సెంటర్‌ను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి

కోటవురట్ల: ప్రజలకు ఉపయోగం కోసం ప్రత్యేక ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, నూరుశాతం ప్రజలకు ఉపయోగపడేలా సిబ్బంది పనిచేయాలని మండల ప్రత్యేక అధికారి ఉదయశ్రీ తెలిపారు. ఆమె బోడపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఆధార్ ప్రత్యేక కేంద్రాన్ని బుధవారం పరిశీలించారు. ఆధార్‌లో పేర్లు మార్పులు, చేర్పులు ఇతర సమస్యలు వెంటనే పరిష్కారం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్‌తో పాటు ఆధార్ ప్రత్యేక కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి కూలీలు వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి



కూలీలతో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి

కోటవురట్ల : వేసవిని దృష్టిలో పెట్టుకొని కూలీలు ఉదయమే పనులకు వెళ్లాలని మండల ప్రత్యేక అధికారి ఉదయశ్రీ తెలిపారు. ఆమె మండలంలో చౌడవాడ గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి అధికంగా ఉన్నందున ఉదయం 6 గంటలకే పనులకు హాజరు కావడం వల్ల కూలీలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. అలాగే రోజూ రూ.272 గిట్టుబాటు అయ్యేలా పనులు చేయాలని తెలిపారు. అలాగే ఎంపీడీవో కార్యాలయంలో ఎన్ఆర్ఈజీఎస్ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ రోజా రమణి ఆధ్వర్యంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పేర్లు నమోదు చేసుకున్న ప్రతి కూలీ పనులు వెళ్లేలా చూడాలన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి జాబ్‌కార్డు అందేలా సిబ్బంది వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఏపీవో గంగునాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

పూడిమడకలో సీపీఎం ప్రచార భేరి



పూడిమడకలో ప్రచార భేరి నిర్వహిస్తున్న దృశ్యం

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని పూడిమడకలో బుధవారం సీపీఎం ప్రచార భేరి నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు ఆర్.రాము మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ ప్రచార భేరి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గనగల నూకరాజు, ధోని అప్పారావు, మాణిక్యం పాల్గొన్నారు.

జీవనియంత్రణ పద్ధతులతో రైతులకు లాభం



సమావేశంలో మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి

అనకాపల్లిటౌన్ : సహజ వ్యవసాయ విధానాలను ఆచరించే గిరి రైతులకు జీవ నియంత్రణ పద్ధతులు ఎంతగానో ఉపకరిస్తాయని గుంటూరు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. అల్లూరి జిల్లా డుంబ్రిగూడ మండలం కిల్లోగూడు గ్రామం ఐసీఏఆర్ జాతీయ వ్యవసాయ కీటక వనరుల కార్యాలయంలో ఈనెల 12వ తేదీన జరిగిన క్విక్ రెన్యువల్ రివ్యూటీం(క్యూఆర్)తో ఆయన సమావేశమయ్యారు. ఈ విధానం ద్వారా రైతులు సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చన్నారు. కాలుష్య రహిత వ్యవసాయ ఉత్పత్తులు పండించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి, చింతపల్లి ఏడీఆర్‌లు ఏడీఆర్ ఏడీఆర్ పి.వి.కె.జగన్నాథరావు, ఎం.సురేష్, జీవ నియంత్రణ శాస్త్రవేత్త ఎం.విశాలాక్ష్మి, శాస్త్రవేత్తలు ముకుందరావు, రమణమూర్తి, ఉమామహేశ్వరరావు, రాజ్‌కుమార్, చిట్టిబాబు, సంజీవిని రైతు ఉత్పత్తిసంఘం దేవుడులు, టీం చైర్మన్ హెచ్‌సీ.శర్మ, టీం సభ్యులు, గిరిరైతులు పాల్గొన్నారు.

తైక్వాండోలో ఉచిత శిక్షణ

తుమ్మపాల : బాలికల ఆత్మరక్షణకు ఎంతగానో ఉపయోగపడే తైక్వాండో ఉచిత శిక్షణ శిబిరాన్ని మే 1 నుంచి 31 వరకు పట్టణంలో ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్ ఎం.సూర్యారావు తెలిపారు. తైక్వాండో నేర్చుకోవడం వల్ల బాలికలకు ఆత్మరక్షణతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని, అలాగే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. వేసవి శిక్షణ శిబిరం ద్వారా బాలబాలికలకు నెల రోజుల పాటు తర్ఫీదు ఇస్తున్నట్టు జిల్లా ఇంచార్జ్ సీహెచ్.చంద్రశేఖర్ తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ పథకాలు సాధించిన శిక్షకులతో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. మరింత సమాచారం కోసం ఫోన్ 8341810905కు సంప్రదించాలన్నారు.

ఇంటర్ ఫలితాల్లో నక్కపల్లి విద్యార్థుల ప్రతిభ



మీనాక్షి (బైపీసీ) 968/1000



అపర్ణ (ఎంపీసీ) 962/1000



వరలక్ష్మి (ఎంపీసీ) 922/1000



రత్నం (బైపీసీ) 914/1000



స్వప్న (సీఈసి) 894/1000



మేరీ (హెచ్ఈసి) 864/1000

- జిల్లాలో రెండో స్థానం
- ఉత్తీర్ణుల్లో బాలికలే టాప్

నక్కపల్లి: బుధవారం విడుదలయిన ఇంటర్‌మీడియట్ రెండో సంవత్సరం పరీక్ష ఫలితాల్లో నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచారు. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి కళాశాల రెండో స్థానం సంపాదించుకుంది. ఈ కళాశాలలో రెండో సంవత్సరానికి సంబంధించి 189 మంది హాజరుకాగా97 మంది ఉత్తీర్ణులయ్యారు. 51శాతం ఉత్తీర్ణత లభించింది. మొదటి సంవత్సరానికి సంబంధించి 125మంది హాజరుకాగా 60 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణతా శాతం 48శాతంగా ఉంది. ఈ కళాశాల నుంచి అత్యధిక మార్కులు సాధించిన వారు బాలికలే కావడం గమనార్హం.

నియోజకవర్గంలో మిగిలిన కళాశాలలు, కేజీబీవీ, గురుకుల కళాశాలల ఫలితాలు పరిశీలిస్తే..పాయకరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఇంటర్ రెండో సంవత్సరం 110 మంది హాజరుకాగా కేవలం 30 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. కోటవురట్ల జూనియర్ కళాశాల నుంచి 126 మందికి 53, కేజీబీవీ కళాశాలల్లో నక్కపల్లి నుంచి 37 మందికి 22, కోటవురట్ల కళాశాల నుంచి 17 మందికి 14 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎస్.రాయవరం కేజీబీవీ నుంచి 33 మంది హాజరుకాగా 15 మంది ఉత్తీర్ణులయ్యారు. నక్కపల్లిలో సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల నుంచి 65 మంది హాజరు కాగా 34 మంది ఉత్తీర్ణులయ్యారు.

నక్కపల్లి కళాశాలలో చదివిన డీఎల్‌పురానికి చెందిన వరలక్ష్మి అనే విద్యార్థిని ఎంపీసీలో 922/1000 మార్కులు సాధించింది. రాజయ్యపేటకు చెందిన తాడేల రత్నం బైపీసీలో 914/1000 మార్కులు, రాజయ్యపేటకు చెందిన కోడ స్వరూప సీఈసీలో 894/1000 మార్కులు, తీనార్లకు చెందిన సిరిపల్లి మేరీ 864/1000 మార్కులు సాధించారు. నాలుగు గ్రూపుల నుంచి అత్యధిక మార్కులు సాధించిన వారు బాలికలే కావడం గమనార్హం. అత్యంత ప్రతిభ కనపరచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ శైలజ, లెక్చరర్లు అప్పారావు తదితరులు అభినందించారు. ఇంటర్ ఫలితాల్లో నక్కపల్లి కళాశాలకు జిల్లాలో రెండో స్థానం రావడం పట్ల ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ అభినందించారు.

గురుకుల కళాశాలలో...

నక్కపల్లి : నక్కపల్లి బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థినులు ఇంటర్ ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనపరిచారు. ఇంటర్ రెండో సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ నుంచి మొత్తం 63 మంది హాజరుకాగా 34 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీల నుంచి 65 మంది హాజరుకాగా 31 మంది ఉత్తీర్ణులయ్యారు. సెకెండ్ ఇంటర్ ఎంపీసీలో అప్పన అపర్ణ 962/1000 మార్కులు సాధించింది. సెకెండ్ బైపీసీలో సెగ్గె మీనాక్షి 968/1000 మార్కులు సాధించింది. మొదటి సంవత్సరంలో సూరిశెటి ఆశ్రిత 380/470(ఎంపీసీ) గంటేడి మల్లిక 405/440 (బైపీసీ) మార్కులు సాధించారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది అభినందించారు.

ఇసుక అక్రమ రవాణాపై చర్యలేవీ?

- వాడీవేడిగా మండల సమావేశం
- అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం



సమావేశంలో ఇరిగేషన్ అధికారులను నిలదీస్తున్న ప్రజాప్రతినిధులు

ఎస్.రాయవరం : మండలంలో కొంతమంది అధికారులు అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారని పలువురు సర్పంచ్‌లు ఎంపీటీసీలు దుయ్యబట్టారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కోన లోవలక్ష్మి అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పేదోడు కట్టుకుటున్న చిన్న ఇంటికి తొట్టె మట్టి కావాలంటే అనుమతులు ఇవ్వని అధికారులు వేల ట్రాక్టర్లు మట్టి అక్రమార్కులు తరలించుకుపోతుంటే ఎందుకుపట్టించు కోవడం లేదని నిలదీశారు. స్థానికులు సమాచారం ఇచ్చినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దీనికి ఇరిగేషన్ ఏఈ చిన్నారావు బదులిస్తూ రాత్రుళ్లు చెరువులో మట్టి తరలించుకుపోతుంటే తాము కాపలా కాయలేమని చెప్పడంతో సభ్యులంతా మండిపడ్డారు. వమ్మవరం, ఎస్.రాయవరం ఎంపీటీసీలు బాలం సూరిబాబు, బొలిశెట్టి గోవిందు మాట్లాడుతూ అక్రమాలు జరుగుతుంటే మేమేం చేయలేమని చెప్పడం సరికాదని, ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుని మట్టి అక్రమ రవాణాను నిలువరించాలని అన్నారు. గృహనిర్మాణశాఖ ఏఈ ప్రసాద్ మాట్లాడుతూ జగనన్న ఇళ్ల నిర్మాణాలకు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సహకరించాలని కోరారు. గ్రామాల్లో అధికారులు పర్యటించినప్పుడు ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వడం లేదని జెడ్పీటీసీ కాకరదేవి సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఎంపీడీవో రామచంద్రమూర్తి మాట్లాడుతూ గ్రామాల్లో ఏ ఒక్కరు పర్యటించినా సర్పంచ్, ఎంపీటీసీలకు సమాచారం ఇవ్వాలని అధికారులకు చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్యామ్, స్థానిక ఎంపీటీసీ వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి బొలిశెట్టి గోవిందరావు, మాజీ ఎంపీపీ బొలిశెట్టి శారదాకుమారి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కర్రి సత్యనారాయణ, సర్పంచ్‌లు శానాపతి శ్రీరాములు, మైలపల్లి శ్రీనివాస్, కొప్పిశెట్టి సత్యం, మల్లే లోవరాజు, కొపాటి గోపాలం, కోశెట్టి వెంకటరమణ, ఎంపీటీసీలు బాలం సూరిబాబు, కేసుబోయిన వెంకటలక్ష్మి, పెనుగొల్లు పీఏసీఎస్ చైర్‌పర్సన్ దోసపాత్రుని హనుమంతరావు పాల్గొన్నారు.

తోటాడలో సచివాలయం ప్రారంభోత్సవం



తోటాడలో సచివాలయం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు, పక్కన గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్, సుకుమారవర్మ

మునగపాక(అనకాపల్లి): మునగపాక మండలంలోని తోటాడలో రూ.40 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే కన్నబాబు రాజు, గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ బుధవారం ప్రారంభించారు. అదే విధంగా త్రిమూర్తుల వారి గుడి వద్ద రూ.6.5 లక్షలతో నిర్మించిన అప్రోచ్ రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, సర్పంచ్ మంగవేణి, ఎంపీటీసీ వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నేతలు షేక్ ఇస్మాయిల్, దొడ్డి బాలాజీ పాల్గొన్నారు.